
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 327 | గురువారం 9 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-






# లోకల్ బాడీ ఎన్నికలు నిలిపివేత

- లోకల్ బాడీ ఎన్నికలను నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ
- ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9 పై కూడా హైకోర్టు స్టే
- రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్‌కు మరొకవైపు నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు
- హైకోర్టు ఆర్డర్‌ను పరిశీలించిన తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోనుంది

**హైదరాబాద్**

హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణ లోకల్ బాడీ ఎన్నికలను నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9 పై కూడా హైకోర్టు స్టే విధించింది. దీనిపై రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. మరొకవైపు నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిలో భాగంగా విచారణను ఆరు వారాలు వాయిదా వేసింది. హైకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక - మిగతా3లో



## రాష్ట్ర అభివృద్ధికి జగన్ వ్యతిరేకి

- డాక్టర్ అవ్వాలనే పేద విద్యార్థుల కలలకు జగన్ అడ్డుగా నిలుస్తున్నాడు
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ కోటాకు 50శాతం సీట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది జగన్ ప్రభుత్వం కాదా?
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూపాయి కూడా జగన్ ప్రభుత్వం ఎందుకు ఖర్చుపెట్టలేదని ప్రశ్నించిన మంత్రి అచ్చెన్నాయుడు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి , అమరావతి**

పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంపదను దోచుకున్న దోపిడీ పాలనకు ప్రతిరూపమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రజల సంక్షేమం కంటే వ్యక్తిగత లాభాలు, కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన జగన్ పాలనను ప్రజలు మరచిపోలేరన్నారు. జగన్ రెడ్డి రాష్ట్ర - మిగతా3లో

## డబుల్ ఇంజన్ సర్కార్ ఆడుతున్న నాటకం జనంకు అర్థమైంది

రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్



**అంకుశం న్యూస్ విజయవాడ అక్టోబర్ 9**

కేంద్రంలో, రాష్ట్రంలో పాలన సాగిస్తున్న డబల్ ఇంజన్ సర్కార్ ఆడుతున్న డబల్ గేమ్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వమే అధికారంలో ఉందని, డబుల్ ఇంజన్ సర్కార్ పాలన నడుస్తున్నదని చెబుతున్నారు. డబల్ ఇంజన్ సర్కారు చేస్తున్న పనులు పొంతన లేకుండా ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డిని లిక్కర్ కేసులో రెండు నెలల పాటు జైల్లో ఉంచారు. ఆయన బెయిల్ పొంది బయటకు వచ్చిన వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ మిథున్ రెడ్డిని ఐ ఎల్ వో కి పంపుతున్నారు. మన భారతదేశం తరపున ఐక్యరాజ్యసమితి కి వెళ్లే ప్రతినిధి బృందంలో మిథున్ రెడ్డిని పంపుతున్నారు. ఒకపక్క - మిగతా2లో

## మాటిస్తున్నా.. ఉప్పాడలో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తా

- చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి
- వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నాం
- పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉంది
- రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి కాకినాడ**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసుకు న్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' - మిగతా3లో



## మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం

- మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే..
- పేదవారికి వైద్యం ఎలా అందుతుంది?'
- ఏడాదికి 150 మెడికల్ కాలేజీ సీట్లను అందుబాటులోకి తెచ్చాం
- అలాంటి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తే పేదవారికి వైద్యం ఎలా అందుతుంది
- చంద్రబాబు పేదవాడికి అన్యాయం చేస్తున్నారు
- విజయనగరం,పాడేరు మెడికల్ కాలేజీలు క్లాసులు ప్రారంభమయ్యాయి
- చంద్రబాబును అడుగుతున్నాం.. చంద్రబాబు ఉత్తరాంధ్రలో నాలుగు మెడికల్ కాలేజీల పరిస్థితుల ఇవి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి నర్సీపట్నం**

ప్రజారోగ్యం, రాష్ట్ర పిల్లల భవితవ్యానికి గొడ్డలి పెట్టులా మారిన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈరోజు(గురువారం, అక్టోబర్ 9వ తేదీ) నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించిన వైఎస్ జగన్.. చంద్రబాబు చేస్తున్న ప్రైవేటీకరణ కుట్రలను ఎండగట్టారు. - మిగతా3లో

## నకిలీ మద్యం సరఫరాను నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

- నకిలీ మద్యంపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై బిఎన్ఎస్ సెక్షన్ల కింద చర్యలు
- ములకల చెరువు కల్తీ మద్యం చర్యలు తప్పవు
- రాష్ట్ర ఎక్సైజ్,భూగర్భ గనుల శాఖా మంత్రికొల్లు రవీంద్ర



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎక్సైజ్ మరియు భుగర్భ గనుల శాఖామాత్యులు కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈమేరకు గురువారం ఎపి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం నివారణకు ఎక్సైజ్ శాఖలోని ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం సమర్ధవంతంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. నవోదయం కింద ఇప్పటికే 21 జిల్లాలను సారా రహిత జిల్లాలుగా చేయడం జరిగిందని - మిగతా3లో

# మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

తాము గతంలో పేదలకు మంచి చేస్తే.. ఈరోజు చంద్రబాబు మాత్రం కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ..

గత మా హయాంలో ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలను తీసుకొచ్చాం ప్రైవేట్ ఆస్పత్రులు ఎక్కువ ఛార్జీ చేస్తే.. తట్టుకోవడం పేదవాళ్లకు అసాధ్యం అందుకే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చింది

అలాంటి ఆధునిక దేవాలయాలను ఎందుకు ప్రైవేట్ పరం చేస్తున్నారు.

అంతా ప్రైవేట్ పరం చేస్తే పేదవారికి వైద్యం ఎలా?

పేదవారు దగా పడకుండా ఎలా ఆపుతారు

పేదవాళ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 17మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చాం

నర్సీపట్నంలో 52 ఎకరాల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టాం

కోవిడ్ సంక్షోభంలోనూ రూ.500కోట్లు ఖర్చు చేశాం

ఈ మెడికల్ కాలేజీలో పూర్తయితే 600 బెడ్లతో పేదలకు ఉచిత వైద్యం అందేది

ఏడాదికి 150 మెడికల్ కాలేజీ సీట్లను అందుబాటులోకి తెచ్చాం

అలాంటి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తే పేదవారికి వైద్యం ఎలా అందుతుంది

చంద్రబాబు పేదవాడికి అన్యాయం చేస్తున్నారు

విజయనగరం,పాడేరు మెడికల్ కాలేజీలు క్లాసులు ప్రారంభమయ్యాయి

చంద్రబాబును అడుగుతున్నాం.. చంద్రబాబు ఉత్తరాంధ్రలో నాలుగు మెడికల్ కాలేజీల పరిస్థితుల ఇవి

ఈ నాలుగు మెడికల్ కాలేజీ కాకా.. ఐటీడీఏ పరిధిలోని మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మాణంలో ఉన్నాయి

పలు మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణాలు పూర్తయ్యాయి

17 మెడికల్ కాలేజీల్లో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తయ్యే పరిస్థితి కనిపించింది.

అందులో ఐదు మెడికల్ కాలేజీల్లో 2023-24 క్లాసులు ప్రారంభమయ్యాయి.



పేదవాళ్లు చదువుకునేందుకు, మెడిసిన్ చదివేందుకు మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయి

అలాంటి కోట్లాది మందికి వైద్యం,విద్య అందించే ఆధునిక దేవాలయాల్ని దగ్గరుండి చంద్రబాబు అమ్మేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు

మొత్తం మెడికల్ కాలేజీలకు ఐదేళ్లలో ఐదుకోట్లు.. ఏడాదికి వెయ్యి కోట్లు ఖర్చు చేయలేరా? చంద్రబాబు

అమరావతిలో లక్ష ఎకరాలు సేకరించి.. అక్కడ రోడ్లు వేయడానికి, డ్రైనేజీలు కట్టడానికి,కరెంట్,నీళ్లు ఇవ్వడానికి మొత్తం యాభైవేల ఎకరాలు.. ఎకరాకు రెండు కోట్లు చొప్పున మొత్తం లక్షకోట్లు కావాలని చెప్పిన చంద్రబాబు.. మెడికల్ కాలేజీలకు రూ. రూ. 4,500 కోట్లు ఖర్చు చేయలేరా?

ఇప్పుడు యాభైవేల ఎకరాలు సరిపోవు.. మరో యాభైవేల ఎకరాలు కావాలని తీసుకుంటున్నారు

ఇలా అమరావతి మొత్తంగా లక్ష ఎకరాలు.. రెండు లక్షల కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతూ.. 70వేల కోట్ల రూపాయల టెండర్లు పిలిచాం అని చెప్పుకుంటూ.. కోట్లాది మందికి మేలు చేసే మెడికల్ కాలేజీలకు,ఉచితంగా వైద్యం అందించే మెడికల్ కాలేజీలకు..ఏడాదికి వెయ్యికోట్లు ఐదేళ్లకు ఐదువేల కోట్లు ఖర్చు పెట్టలేక.. ప్రైవేట్ పరం చేస్తున్నారా? చంద్రబాబు.

అయ్యా చంద్రబాబు నీకే చెప్తున్నా.. రేపటినుండి మీకు చుక్కలే

అయ్యన్నపాత్రుడుకి వైఎస్ జగన్ కౌంటర్!

అందుకే రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం

ఇందులో భాగంగా నర్సీపట్నానికి సంబంధించి సీనియర్ నేత,ఎమ్మెల్యే,స్పీకర్ చంద్రబాబులా తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు

అబద్ధాలు చెబుతూ.. తాను కూడా చంద్రబాబు కంటే నాలుగు ఆకులే ఎక్కువే అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. రుజువు చేసుకుంటున్నారు

దీన్ని వ్యతిరేకిస్తూ చంద్రబాబుకు బుద్ధిరావాలి' అని యాజిటేషన్ కార్యక్రమం చేస్తున్నాం.

ఇదే నర్సీపట్నం నేత,స్పీకర్‌కు చెబుతున్నాను.. అబద్ధాలు చెప్పడం,మోసం చేయడం,ఎంతవరకు ధర్మం అని అడుగుతున్నాం.

ఈమెడికల్ కాలేజీలకు జీవో ఎక్కడుందని అడుగుతారా?.. ఇదిగో జీవో నెంబర్ 204

స్పీకర్ పదవిలో ఉండి జీవో నెంబర్ 204 లేదని అబద్ధాలు చెప్పినందుకు మీ పదవికి మీరు అర్హులేనా? అని ఆలోచన చేయండి.

తప్పుడు మాటలు చెబుతూ.. ప్రజల్ని తప్పుదోవ పట్టించే కార్యక్రమంలో చంద్రబాబుకు చేతులు కలిపినందుకు స్పీకర్ కూడా తలదించుకోవాలి

ఇదే పెద్దమనిషి చంద్రబాబు 2024 జూన్‌లో అధికారంలోకి వస్తే..సెప్టెంబర్ 3న మొత్తం 17 మెడికల్ కాలేజీల్లో నిర్మాణాలు ఆపమని ఓ మోమో డిక్లేర్ చేశారు.

వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం

మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ వైఎస్ జగన్ పిలుపు

అక్టోబర్ 10 నుంచి నవంబర్ 22 వరకు రచ్చబండ,సంతకాల సేకరణ

అక్టోబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు

నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు

నవంబర్ 23న నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు సంతకాల పత్రాలు

నవంబర్ 24న జిల్లా కేంద్రాల నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలింపు

గవర్నర్‌కు నివేదన, కోటి సంతకాల పత్రాల అందజేత

## నకిలీ మద్యం సరఫరాను నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

వివరించారు.అక్రమ మద్యం నియంత్రణపై ఇప్పటికే ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఎట్టిపరిస్థితుల్లోను రాష్ట్రంలో అక్రమ మద్యం నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి రవీంద్ర పునరుద్ఘాటించారు.కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్ఫోర్సుమెంట్ ను మరింత కట్టుదిట్టం చేయడం జరిగిందని దాంతో రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల పనితీరు బాగా మెరుగుపడిందన్నారు.అదే విధంగా రాష్ట్రంలో 5 ప్రాంతాల్లో ల్యాబ్ లను ఏర్పాటు చేసి అవసరమైన తనిఖీలు చేసి నాణ్యమైన మద్యం సరఫరాకు తగిన చర్యలు చేపట్టినట్టు తెలిపారు.నకిలీ మద్యం తయారీ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని గత ప్రభుత్వం నకిలీ మద్యం విషయంలో చాలా ఉదాసీనంగా వ్యవహరించిందని కూటమి ప్రభుత్వం వచ్చాక నకిలీ మద్యం తయారీపై దృష్టి సారించిందని పేర్కొన్నారు.ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి సామాన్యుడికి కూడా అందుబాటులో నాణ్యమైన మద్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు.నకిలీ మద్యం విషయాన్ని కూడా ప్రతిపక్షం రాజకీయం చేయడం దారుణమని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. ఫేక్ ప్రచారాలతో ఉద్దేశ్య పూర్వకంగా వైసిపి ప్రజల్లో భయభ్రాంతులు సృష్టించాలని ప్రయత్నిస్తోందని నకిలీ మద్యంపై విష ప్రచారానికి తెరలేపారని ఏ కారణంతో చనిపోయినా నకిలీ మద్యంతో ముడిపెట్టి ప్రచారం చేస్తున్నారని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.నకిలీ మద్యంపై మాజీ సియం తన సొంత మీడియాలో విష ప్రచారం




చేయిస్తున్నారని తప్పుడు కథనాలపై విచారణ జరిపించి నిజా నిజాలు నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు.ప్రింట్ మీడియా లేదా ఎలక్ట్రానిక్ మీడియా లేదా సోషల్ మీడియాలో గాని తప్పుడు కథనాలు,ప్రసారాలు ద్వారా ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నాలు చేసే వారిపై బిఎన్ఎస్ 353 (భారతీయ న్యాయ సంహిత)కింద అదే విధంగా తప్పుడు వార్తలు,ప్రసారాలు ద్వారా ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేసిన వారిపై బిఎన్ఎస్ 356 కింద కేసులు నమోదు చేసి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.2019-2024 గత ప్రభుత్వ హయంలోని నకిలీ మద్యం అంశాలపై కూడా పూర్తిగా దర్యాప్తు చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ శాఖామంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా ములకల చెరువు నకిలీ మద్యం కేసుకు సంబంధించి అసిస్టెంట్ కమీషనర్ ఎన్ఫోర్సుమెంట్ ఆధ్వర్యంలో తనిఖీలు 30 కేస్ల నకిలీ మద్యాన్ని,కొన్ని కార్టన్లు, ఫేక్ లేబుళ్లు,క్యాప్ సీలింగ్ పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని మంత్రి రవీంద్ర చెప్పారు. తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాస్ కు ఈనకిలీ మద్యం కేసుతో సంబంధం ఉందని,జయచంద్రా రెడ్డి అనే వ్యక్తికి కూడా భాగస్వామ్యం ఉందని ఇబ్రహీంపట్నానికి చెందిన జనార్దన్ అనే వ్యక్తి షాపులపైనా తనిఖీలు జరిగాయని జనార్దన్ సోదరుడు అద్దెపల్లి జగన్ మోహన్ రావును కూడా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.ఇబ్రహీంపట్నంలోని ఏఎన్ఆర్ బార్ కు ఈ కేసుతో సంబంధం ఉందని టీడీపీకి చెందిన జయచంద్రారెడ్డిపై వెంటనే పార్టీపరంగా చర్యలు తీసుకున్నామని,నిర్లక్ష్యం వహించిన ఎక్సైజ్ ఎస్ఐని సస్పెండ్ చేశామని వివరించారు. ఈసంఘటనకు బాధ్యులైన వారి అందరిపైనా చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోడవం జరుగుతుందని తెలిపారు.కాగా నకిలీ మద్యం కేసుతో సంబంధం ఉన్న తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాసరావుపై వైసీపీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని మంత్రి రవీంద్ర అన్నారు. ఈమీడియా సమావేశంలో ఎక్సైజ్ శాఖ కమీషనర్ శ్రీధర్,ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పాల్గొన్నారు.

# మరో కొత్త ఆర్వోబీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వేగం పుంజుకుంది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పలు జాతీయ రహదారుల నిర్మాణాలు, రైల్వే ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే మరో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం నుంచి ఆమోదం లభించింది. విజయ వాడ వాంబేకాలనీ వాసుల చిరకాల కోరికను నెరవేరుస్తూ వాంబే కాలనీ- మధురానగర్ మధ్యన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వాంబే కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు మోక్షం కలుగుతున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం సహకారం తో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు ప్రాజెక్టులలో కదలిక వస్తోంది. ఈ క్రమంలోనే విజయవాడ వాంబే కాలనీ వాసుల చిరకాల కోరిక నెరవేరబోతోంది. ఈ కాలనీలో నివసించే పేదలు, కూలీల కల ఎట్టకేలకు నెరవేరనుంది. మధురానగర్ - వాంబేకాలనీ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే (రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో త్వరలోనే లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి సంబంధించి అడుగులు పడనున్నాయి.అజిత్ సింగ్ నగర్, వాంబేకాలనీలలో నివసించే కూలీలు, నిరుపేదలు పనుల కోసం విజయవాడ నగరంలోకి రావాలంటే అవస్థలు పడాల్సి వస్తోంది. సుమారు 50 వేల మంది కూలీలు, కార్మికులు విజయవాడలోకి రావాలంటే



వాంబేకాలనీ- దేవీనగర్ మధ్య ఉన్న రైల్వేట్రాక్‌ను దాటాల్సి వస్తోంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నిత్యం ఈ రైల్వేట్రాక్ దాటుతూ రాకపోకలు సాగిస్తున్నారు. విజయవాడ-విశాఖ రైల్వేలైన్ దాటి దేవీనగర్, మధురానగర్ మీదుగా నిత్యం ఎంతోమంది రాకపోకలు సాగిస్తున్నారు. ఈ ట్రాక్ సుమారుగా పది అడుగుల ఎత్తు ఉండటంతో మహిళలు, చిన్నారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పలుసార్లు ప్రమాదాలు కూడా జరిగాయి.దీంతో ఈ సమస్యను పరిష్కరించాలని, రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని చిన్ని ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఈ అంశం మీద రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ కూడా రాశారు. ఈ లేఖపై స్పందించిన రైల్వే మంత్రి.. వాంబే కాలనీ- మధురానగర్ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈ మేరకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి లేఖ ద్వారా సమాచారం అందించారు.లిమిటెడ్ హైట్ సబ్ వే ( రైల్వే అండర్ (బ్రిడ్జి) నిర్మాణానికి సంబంధించిన డిజైన్, డ్రాయింగ్ పనులు ప్రారంభించామని.. లేఖలో వివరించారు. ఈ నిర్మాణం పూర్తి అయితే అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ మీద భారం తగ్గుతుంది. అలాగే వేలాది మందికి ప్రయోజనం చేకూరనుంది. మరోవైపు చిరకాల స్వప్నమైన రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో వాంబే కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ ఆడుతున్న నాటకం జనంకు అర్థమైంది

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో లిక్కర్ మాఫియా కేసులో ఆయన్ను జైలుకు పంపారు. మరోపక్క భారతదేశ ప్రతిష్టను, ఔన్నత్యాన్ని చెప్పటానికి అదే ఎన్డీఏ ప్రభుత్వం ఐ ఎల్ వో కి పంపుతుంది. దీనిని బట్టి డబల్ ఇంజన్ సర్కార్ డబల్ గేమ్ ఆడుతున్నట్లుగా తెలుస్తోంది. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబులు కనీసం సిగ్గుపడకుండా ఇలాంటి పనులు చేయటం విచారకరం. లిక్కర్ మాఫియాలో కోట్లాది రూపాయలు అక్రమాలకు పాల్పడ్డారని ఎంపీని అరెస్టు చేయించిన చంద్రబాబు నాయుడు తాను చేసిన తప్పుకి మిథున్ రెడ్డికి క్షమాపణ చెబితే బాగుంటుంది. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ప్రజలను తికమక పరుస్తోంది. ఈ అంశంలో రాష్ట్ర ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. మోడీతో కుమ్మక్కై మోడీకి తలవంచి రాష్ట్రంలో దిక్కుమాలిన రాజకీయాలు నడపడం మానుకోవాలని హితవు పలుకుతున్నాం. మిథున్ రెడ్డిని ఐక్యరాజ్యసమితికి పంపిన అంశంలో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.

## మాటిస్తున్నా.. ఉప్పాడలో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తా

-మొదటిపేజీ తరువాయి

రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తాం. మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తాను. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొందిస్తాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కొద్దిరోజుల క్రితం ఉప్పాడలో మత్స్యకారులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. పరిశ్రమల వ్యర్థాలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని.. ప్రభుత్వం ఆదుకోవాలని ధర్నా చేపట్టారు. ఈ నిరసనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ మత్స్యకారుల సమస్యలను పరిష్కరిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఓ కమిటీని నియమించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తాను కూడా కాకినాడ వచ్చి మత్స్యకారులతో సమావేశమవుతానని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు గురువారం పవన్ కాకినాడ వచ్చారు.

## రాష్ట్ర అభివృద్ధికి జగన్ వ్యతిరేకి

-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధికి వ్యతిరేకి. తన స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనుడు. పేద విద్యార్థుల కలలు నిజం కాకుండా అడ్డుకట్ట వేస్తున్నాడు. కానీ, ఈసారి ప్రజలు మోసపోరు నిజం వెలుగులోకి వచ్చింది అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు, వైద్య విద్యా అవకాశాలను విస్తరించేందుకు పీపీపీ (%ూబఎశ్రీఱఛ-ూతీఱఙa్‌వ ఙaతీఅవతీంష్ట్రఱజూ%) విధానంలో మెడికల్ కాలేజీలను స్థాపించేందుకు ముందుకు వస్తోందని తెలిపారు. ఈ పీపీపీ విధానం ప్రజలకు మేలు చేసే, వైద్య రంగం అభివృద్ధికి దోహదం చేసే మంచి ఆలోచన అని అన్నారు. అయితే, ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఈ విధానాన్ని కూడా జగన్ వ్యతిరేకించడం విచారకరమని మంత్రి విమర్శించారు. ప్రజలకు మేలు చేసే ఏ కార్యక్రమానికైనా జగన్ వ్యతిరేకిస్తారు. పీపీపీ మోడల్ అనేది ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన నమూనా. ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేట్ పెట్టుబడులు కూడా వస్తే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు లభిస్తాయి అని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన పూర్తిగా ఒక రాజకీయ నాటకం అని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. జగన్ రెడ్డి పర్యటనల్లో ప్రజల సమస్యలకు పరిష్కారం ఉండదు, డ్రామా మాత్రమే ఉంటుంది. ఒకపక్క జగన్ నర్సీపట్నం వస్తుంటే .. మరోపక్క వైసీపీ పార్టీ నేతలు ఆ పార్టీని వీడుతున్నారని అన్నారు. వైసిపి మాజీ చైర్పర్సన్ ,వైస్ చైర్మన్ తో సహా మరో 1000 మంది వైసీపీ పార్టీ వారు తెదేపాలో చేరారని తెలిపారు.

జగన్ పాలనలో మెడికల్ కాలేజీల పేరుతో కోట్ల రూపాయలు వృథా అయ్యాయి. కాని, ఫలితం మాత్రం శూన్యం. ఇకనైనా జగన్ మేల్కొని, ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి అని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమం కోసం ప్రతి అడుగూ ఆలోచనాత్మకంగా వేస్తోందని మంత్రి తెలిపారు. పీపీపీ విధానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ అధునాతన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణాల విషయంలో జగన్ రెడ్డి చేస్తున్న అబద్ధాలు, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ఒక్కొక్కటిగా బట్టబయలు చేశారు. గంగవరం పోర్టును ప్రైవేటుకు అమ్మేసింది జగన్ ప్రభుత్వం కాదా? విశాఖ స్టీలు భూముల్ని ప్రైవేటుకు అమ్మేయమని చెప్పింది జగన్ కాదా? జగన్ విధ్వంస పాలన వల్ల కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కుంటుంది వాస్తవం కాదా? ఉన్న కొద్దిపాటి నిధులు మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే సంక్షేమ పథకాలకు కోతలు పడవా? ఉద్యోగులకు జీతాలు చెల్లించని స్థితి రాదా? రోడ్లు వేయలేని స్థితి రాదా? ఇలా దెబ్బతీయాలనే కదా జగన్ కుట్ర చేస్తున్నాడని మంత్రి మండిపడ్డారు.

## మళ్లీ భూసేకరణా?

-మొదటిపేజీ తరువాయి

కొంత భూమి ఇవ్వకపోవడం వల్ల.. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సంస్థలకు భూ కేటాయింపులు, రైతులకు స్థలాల కేటాయింపు వంటి పనులు ఆగిపోతున్నాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సమస్యలను అధిగమించడానికి ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతోంది. ఎప్పటికీ రాజధాని అమరావతిలో ప్రత్యేక ప్రాజెక్టుల అమలు కోసం కంపెనీల చట్టం కింద ఒక ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు పొరపాలక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే నిర్ణయించిన ఎనిమిది ప్రాజెక్టులతో పాటు భవిష్యత్తులో చేపట్టే ఇతర ప్రాజెక్టులు కూడా నిర్వహించనుంది. 10 కోట్ల రూపాయల షేర్ క్యాపిటల్ తో ప్రారంభం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఉండనున్నారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ప్రధానంగా గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం, స్మార్ట్ ఇండస్ట్రీలు, కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, రోప్ వే, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ఉన్నాయి. ఇవన్నీ అమరావతి రాజధాని నిర్మాణంలో కీలక పాత్ర పోషించేవే. అమరావతిని ఒక ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంలో ఈ సరికొత్త విధానం కీలక పాత్ర పోషించనుంది.

### ప్రపంచ బ్యాంక్ బృందం ముందు

రాజధాని అమరావతి రైతుల్లో కొందరు ప్రభుత్వ భూసమీకరణకు అంగీకరించడం లేదు. తమ భూములను రాజధాని నిర్మాణానికి ఇవ్వబోమని వారు స్పష్టం చేస్తున్నారు. తమకు ఈ భూములే జీవోనాపాధి అని ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తే తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెబుతున్నారు. అంతేకాదు తాజాగా రాజధాని అమరావతిలో పర్యటించిన వరల్డ్ బ్యాంకు అధికారులకు రైతులు సీఆర్డీఏ అధికారులపై ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన పసుపులేటి జమలయ్య, కలపా శరత్ కుమార్ లు మందడంలోని తన భూములను బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని, తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. దీంతో అమరావతి రాజధాని రైతులకు సంబంధించిన ఫిర్యాదును పరిశీలించిన వరల్డ్ బ్యాంకు బృందంలోని సభ్యులు రైతులు ఇవ్వనని చెబుతున్న భూముల వివరాలను పరిశీలించాని సీఆర్డీఏ అధికారులను కోరారు. దీనిపై పూర్తి స్థాయి నివేదికను సమర్పించాలని కూడా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సీఆర్డీఏ అధికారులు కోరారు. దీంతో రెవెన్యూతో పాటు సీఆర్టీఏ అధికారులు నేడు భూముల ఇవ్వని రైతుల వివరాలతో పాటు సమగ్ర సర్వేను అమరావతి ప్రాంతంలో చేపట్టనున్నారు. గతంలో రాజధాని భూములు ఇచ్చిన రైతులకు ఇంకా ప్లాట్లు కేటాయించలేదని, తమ భూమని ప్రభుత్వం తీసుకుంటే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వారంటున్నారు. రాజధాని పరిసర ప్రాంతంలో రెవెన్యూ, సీఆర్డీఏ అధికారులు సర్వే చేపట్టనుండటంతో పోలీసులు కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఫిర్యాదు చేసిన రైతులకు చెందిన భూములు కావని సీఆర్డీఏ అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు తెలిపారు. అయితే సమాచార హక్కు చట్టం నుంచి సేకరించిన సమాచారాన్ని రైతులు ఇవ్వడంతో

# అన్ని వస్తువుల మీద ధరలు తగ్గించాం..

- : రాష్ట్రంలో పలు ప్రజోపయోగ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోంది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం..

- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

- : నగరంలోని టవర్ క్లాక్ వద్ద మెడికల్ షాపులలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ లో భాగంగా ధరల తగ్గింపుపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అవగాహన కల్పించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు..





**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 09 :** సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ తో భారతదేశంలోని ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరడం జరుగుతోందని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. గురువారం అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న శివశంకర్, రూప మెడికల్ షాపులలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ లో భాగంగా ధరల తగ్గింపుపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ లో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ లు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు, తనిఖీలు చేస్తున్నారన్నారు. ఇవాళ ప్రధానంగా మెడికల్ షాపులలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, మెడికల్ సెక్టార్ కి సంబంధించిన థీమ్ లో భాగంగా నేడు పలు మందుల దుకాణాలను తనిఖీ చేశామన్నారు. సామాన్యుల నుంచి మధ్య తరగతి వరకు అన్ని వస్తువుల మీద ధరలు తగ్గించామన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కట్టుబడినది చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అని, ప్రజలకు మరింత మెరుగైన మరియు నాణ్యమైన సేవలు అందించడానికి కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు. తాను ఇంతకుముందే చెప్పినట్టు జిల్లా అభివృద్ధికి కూలీలాగా పనిచేస్తానన్నారు. అంతకుముందు తగ్గిన ధరల ప్రకారం మందులను విక్రయిస్తున్నారా లేదా అనేది దుకాణాల యజమానులను, వినియోగదారులను అడిగి తెలుసుకుని వివరాలను మంత్రి, ఎంపీ, కలెక్టర్ తనిఖీ చేశారు. తగ్గించిన ధరల ప్రకారమే మందులను విక్రయిస్తున్నామని మంత్రికి వివరించిన మెడికల్ షాపుల యజమానులు వివరించారు. షాపులలో జీఎస్టీ తగ్గింపునకు సంబంధించిన వివరాలు ప్రదర్శించారా అంటూ మంత్రి ఆరా తీశారు. అనంతరం పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం.. అనే పోస్టర్లను మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ హేమ, డిప్యూటీ కమిషనర్ భాస్కర్ వల్లి, అసిస్టెంట్ కమిషనర్ సంజీవరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సెక్రెటరీ రంగారెడ్డి, మెడికల్ షాప్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భద్రత- సామాజిక భద్రత.

- రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. సవితమ్మ.

- బాలికల విద్యతోనే అభివృద్ధి.

- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్





**అంకుశం ప్రతినిధి పెనుకొండ అక్టోబర్,9:-** ఎన్డీఏ ప్రభుత్వం మహిళా పక్షపాతి, మహిళలు ఈ రంగాల్లో రాణించడం జరుగుతోందని రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. సవితమ్మ అన్నారు. గురువారం గోరంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని 1000 మంది విద్యార్థినీలతో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. సవితమ్మ,జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ లు శాంతి కపోతాన్ని ఎగరవేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నుండి గోరంట్ల ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వరకు కొనసాగి, మానవహారం చేసి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. సవితమ్మ మాట్లాడుతూ బాలికలు, మహిళలు ఏదైనా అనుకుంటే సాధించగలమని అన్నారు. ఎంతోమంది మహిళలు ఉన్నత స్థాయి పదవుల్లో ఉండడం జరిగిందని అన్నారు. ఏ రంగంలో అయినా మహిళల ప్రాధాన్యత ఉందని అన్నారు. అందుకని ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొని రావడం జరిగిందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళలకు ఆస్తిలో భాగం కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల చదువుకొని స్థాయిలను అధిరోహించాలని అన్నారు. విద్యతోనే అన్ని అందుతాయని అన్నారు. విద్యార్థినిలు పాఠశాలకు వెళ్లి చదువుకోవాలని అన్నారు. ఎవ్వరు కూడా బడి మానివేయరాదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆడపిల్లలకు, మహిళలకు అనేక సంక్షేమ పథకాలను చేయడం జరుగుతోందని అమలు చేయడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో ముచ్చటించి ఏం చదువుతున్నారు, ఎంతవరకు చదువుతారు, చదివి ఏ స్థాయికి వెళతారు తదితర వివరాలను అడిగి నాణ్యత మైన విద్యను పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అలాగే విద్యార్థినిలు తమకు క్రీడా మైదానం లేదని తెలుపగా కలెక్టర్ వెంటనే క్రీడా మైదానాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ప్రమీల, డిపిఓ సమత, తాసిల్దారు మారుతి ప్రసాద్, ఎంపీడీవో కమలాబాయి, ప్రధాన ఉపాధ్యాయులు బి ఈశ్వర ప్రసాద్, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 33 వార్డులో ఓట్ల వివరాలు సేకరిస్తున్న వైసిపి నేతలు



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 9:** ధర్మవరం మాజీ ఎమ్మెల్యే , వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త - "శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచనలమేరకు ధర్మవరం పట్టణంలో 33 వ వార్డ్ (మారుతీ నగర్) లో ఓటర్ లిస్ట్ లో , పేర్లు , డోర్ నెంబర్లో ఉన్నారా లేరా , వివాహం అయ్యి వెళ్ళారా , చనిపోయినా ఓటర్ లిస్టులో అలాగే ఉన్నాయా అని డోర్ టు డోర్ తిరుగుతూ వెరిఫికేషన్ చేస్తున్న 33 వ వార్డ్ ఇంచార్జ్ - బడన్నపల్లి కేశవరెడ్డి , వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ - యస్ టి - సెల్ జాయింట్ సెక్రటరీ - దేవరకొండ రమేష్ , శివ , రామ్మూర్తి , సుధాకర తదితరులు పాల్గొన్నారు.

## పయ్యావుల కేశవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 9:** అనంతపురం పట్టణం రాంనగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు కార్యాలయంలో గురువారం ఉదయం గౌరవ రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కి పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ జిల్లా అభివృద్ధిపై మంత్రి పయ్యావుల కేశవ్ కలెక్టర్ ఓ ఆనంద్ వివిధ అంశాలపై చర్చించారు

## మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది:అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 09:** అగ్ని ప్రమాదంలో గాయపడిన చిట్టూరి యామిని కాకినాడ ప్రభుత్వం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ ..నిన్నటి రోజున డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరానికి సంబంధించి కొమరిపాలెం వారు నిర్వహిస్తున్న లక్ష్మీ గణపతి ఫైర్ వర్క్స్ దగ్గర ప్రమాదం జరగడం, అక్కడ ఆరుగురు మరణించడం జరిగింది. అదేవిధంగా నలుగురికి తీవ్రంగా గాయాలు అవడం వారిని మొదటిగా ప్రవేట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లడం, అక్కడి నుంచి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం కూడా జరిగింది.

అయినప్పటికీ కూడా అందులో ఇద్దరు మరణించడం జరిగింది. ఈ 8 మందిలో అధిక శాతం అనపర్తి నియోజకవర్గం మహిళలు,అదేవిధంగా పురుషులు ఉన్నారు. ముఖ్యంగా అనపర్తిలోనే నలుగురు దుర్మరణంపాలు అవ్వడం జరిగింది. అందులోని అనపర్తి సావారానికి చెందిన 3 మహిళలు ఉన్న పరిస్థితులో నిన్నటి రోజున ఈ విషయాన్ని వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి, అటు కోనసీమ తూర్పుగోదావరి కలెక్టర్ దృష్టికి,అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

ముఖ్యమంత్రి కూడా వెంటనే స్పందించి తక్షణమే విశాఖపట్నంలో ఉన్న హెూం మంత్రి ని ఇక్కడ సంఘటన స్థలానికి పంపించడం, వారు వచ్చి ఇక్కడ అంతా పరిశీలన చేయడం జరిగింది.ఈరోజు అధికారులు నివేదిక అందిన తర్వాత ముఖ్యమంత్రి ఏ విధమైన పరిహారం ఇవ్వాలి అనే దాని పైన నిర్ణయం తీసుకోబోతున్నారు. తప్పనిసరిగా పెద్ద మొత్తంలో పరిహారం ఇవ్వాలని మండపేట శాసనసభ్యులు, ఇటు అనపర్తి నియోజవర్గానికి సంబంధించి నేను కోరడం కూడా జరిగింది. అదేవిధంగా హెూం మంత్రి గారు కూడా ఒక నివేదిక ఇచ్చి తగిన విధంగా పరిహారం ఇప్పించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. ముఖ్యంగా ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన ఒక సంఘటనలో ఒకేసారిగా ఇంత మంది మరణించడం అనేది చాలా బాధాకరమైన విషయం. ఇప్పుడే కొన్ని కుటుంబాలను పరామర్శిస్తే, ఆ కుటుంబాలలో చిన్న చిన్న పిల్లలు ఉండి, ఇటీవల కాలంలో ఒక మహిళకు అయితే భర్త మూడు నెలల క్రితం చనిపోవడం జరిగింది. ఇవాళ ఈ మహిళ చనిపోవడం జరిగింది వారి పిల్లలు ఎవరైతే ఉన్నారో దిక్కులేని వారు అయిన పరిస్థితి ఇటువంటి హృదయ విధారకమైన సంఘటనలు అన్ని విధాలుగా వారికి ప్రభుత్వం తరుపు నుంచి సహాయసహకారాలు అందించడం జరుగుతుంది, వారి భవిష్యత్తు కోసం కూడా ఏదైతే ఇవాళ చంద్రబాబు నాయుడు ఇచ్చినటువంటి %ూ%4 కార్యక్రమం ఉందో ఆ %ూ%4 కార్యక్రమంలో ఇటువంటి వారందరిని చేర్చుకుని వారికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందించడానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తామని తెలియజేసుకుంటూ, మృతులకు సంతాపం తెలియజేసుకుంటూ, అందరి కుటుంబాలకు ప్రగాఢమైన సానుభూతి తెలియజేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్నిప్రారంభించిన మండల బిజెపి అధ్యక్షుడు కర్రి బుల్లిరెడ్డి

- నేత్ర సమస్యలపై అశ్రద్ధ గా ఉండొద్దు-అనారోగ్యానికి గురి కావద్దు






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 09:** కంటికి సంబంధించిన అనారోగ్య సమస్యలు ఉన్నప్పుడు అశ్రద్ధ చేయకుండా వైద్య సేవలు పొందాలని అనపర్తి మండల బిజెపి అధ్యక్షులు కర్రి బుల్లి రెడ్డి అన్నారు .అనపర్తి మండలం పీరా రామచంద్రపురం గ్రామంలో గురువారం అకి రా కంటి ఆసుపత్రి వైద్యులచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి కర్రి బుల్లిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు,

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బుల్లిరెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు కంటికి సంబంధించిన సమస్యల పై దృష్టి సారించాలన్నారు, అశ్రద్ధ చేస్తే కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు, 120 మందికి వైద్య సేవలు అందించి 25 మందికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందించగా, మరో 13 మందికి శస్త్ర చికిత్స చేయవలసిందన్నారు,గ్రామ మాజీ ఉప సర్పంచ్ కర్రీ శ్రీనివాసరెడ్డి, ద్వారంపూడి తాతారెడ్డి, ఆర్.ఎం.పి వైద్యులు విజ్జు శ్రీనివాసరావు, జనసేన భువనేంద్ర రెడ్డి , ఎన్డీఏ కూటమి ప్రతినిధులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం పైన సి.బి.ఐవిచారణ జరిపించాలి

- కేంద్ర హెూం శాఖ మంత్రి కి, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 9:** రాష్ట్రము నకిలీ మద్యం అక్రమ వ్యాపారం పైన అధికార, ప్రతిపక్ష నేతల మధ్య జరుగుతున్న ఆరోపణల పైన, వారు మాట్లాడు తున్న వ్యాఖ్యల పైన, వారి అనుకూల పత్రిక లలోను, ఛానల్ లలోను వస్తున్న కథనాల పైన, జరిగిన ఆర్థిక వ్యవహారాల పైన సి.బి.ఐచేత విచారణ జరిపించాలని, వారి మాటలను సుమోటోగా స్వీకరించాలని ఉన్నత న్యాయ స్థానల న్యాయ మూర్తులకు విజ్ఞప్తి చేస్తున్నాము. అని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు డిమాండ్ చేశారు. అదేవిదంగా ఇప్పటి వరకు వీరి పాలనలో అంటే గత 11 సంవత్సరాలనుండి ఈ రాష్ట్రములో కల్తీ మద్యం సేవించి ప్రాణాలు కోల్పోయిన వారి వివరాలను సేకరించి వారి ప్రాణాలు పోవడానికి కారణం ప్రభుత్వం అనుమతి తో మద్యం వ్యాపారం జరుగుతుంది కావున ఈ మద్యం తాగి ప్రాణాలు పోగొట్టుకున్న వారికీ బాధ్యత ప్రభుత్వ పెద్ద లదే అని, వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేసి ఇలాంటి సంఘటనలు భవిష్యత్తు లో జరగ కుండా ప్రజల ప్రాణాలకు రక్షణ కలిపించాలని కేంద్ర ప్రభుత్వం కు, కేంద్ర హెూం శాఖ మంత్రి కి రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, (RPS) వ్యవస్థాపకులు, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ అంశాల పైన సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి గారికి లేఖ కూడా రాయడం జరుగుతుంది. అని పోతుల నాగరాజు అన్నారు. ఎందుకంటె ప్రభుత్వమే ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం అయితే ఇక ఆ ప్రజలకు రక్షణ ఎవరు అని మేము భావిస్తున్నాము. అందుకే ఒక బాధ్యత కలిగిన పౌరుడుగా రాష్ట్రము జరుగుతున్న నకిలీ మద్యం పైన, కల్తీ మద్యం తాగి ప్రాణాలు కోల్పోయిన వారి వివరాలు సేకరించి వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి ఒక కోటి రూపాయలు నష్ట పరిహారం కూడా చెల్లించే విధంగాను, వారి మరణంకు కారణం ఈ కల్తీ మద్యమే కాబట్టి దానికి పాలకుల పైన, అధికారుల పైన, నకిలీ మద్యం, కల్తీ మద్యం తయారు చేసిన కంపెనీ ల పైన, యాజమాన్యం పైన కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వంకు పోతుల నాగరాజు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రతి ఇంటిపై సోలార్ కనిపించాలి

- పీఎం సూర్య ఘర్ ప్రతినిధులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

- వెంకాటపురంలో బడ్డింగ్ లీఫ్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 9:** రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఇంటి పై అవకాశం ఉన్న ప్రతి చోట సోలార్ ను ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన అధికారులు అధికారులు కంపెనీ ప్రతినిధులుచర్యలు తీసుకోవాలని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారు. పీఎం సూర్య ఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో బడ్డింగి లీఫ్ ఇన్ ఫ్రా టెక్ ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా పీఎం సూర్యఘర్ పథకం అమలయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముందుగా పథకం గురించి ప్రతి ఒక్కరికీ అర్థమైతే.. అందరూ తీసుకునేందుకు ముందుకొస్తారన్నారు. కేవలం గృహ వినియోగదారులు మాత్రమే కాకుండా పాఠశాలలు, ఎవరైనా కంపెనీలు వంటి వాటి మీద కూడా పెద్ద ఎత్తున సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు గురించి తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. కనీసం పది చదరపు మీటర్లు లేదా వంద చదరపు అడుగుల స్థలంలో ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. గృహానికయ్యే విద్యుత్ ఛార్జీల మొత్తాన్ని తగ్గించుకోవడంతో పాటు అదనంగా ఉత్పత్తయ్యే విద్యుత్ ను విక్రయించుకోవచ్చన్నారు. ఇలాంటి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

# రహదారి నిర్మాణ కొలతలు పరిశీలించిన ఆర్డీఓ చంద్రమోహన్

-యజమానులు స్వచ్ఛందంగా సర్దుకోవాలి

-ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వాళ్లకు ఎలాంటి నష్టపరిహారం ఉండదు

- కొలతల్లో అధికారులది పూటకోమాట, రోజుకోమాట అని ప్రజల ఆగ్రహం




**పోరుమామిళ్ల, అక్టోబర్ 09(అంకుశం పత్రిక):** సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న పట్టణంలోని ప్రధాన రహదారి నిర్మాణ పనులకు సంబంధించి రోడ్డు విస్తీర్ణము కొలతలు తదితర విషయాలు, సమస్యల గురించి పరిశీలించేందుకు బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ గురువారం పోరుమామిళ్ల పట్టణానికి విచ్చేయడం జరిగింది. పట్టణంలోని అగ్ని మాపక కేంద్ర కార్యాలయం నుండి మలకత్తువ వరకు 25 కోట్ల రూపాయల వ్యయంతో ఈ నిర్మాణ పనులు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్బంగా ఆర్డీఓ చంద్రమోహన్, ఆర్ అండ్ బి డిఈ సలీం, స్థానిక తహసీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డితో కలిసి పట్టణంలోని వై జంక్షన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు నడుచుకుంటూ రోడ్డుకు ఇరు ప్రక్కల వున్న నివాసితులతో, షాపుల యజమానులతో మాట్లాడటం జరిగింది. వెంటనే ప్రభుత్వ స్థలంలో వున్న వాళ్లు స్వచ్ఛందంగా వెనక్కు సర్దుకోవాలని, లేని పక్షంలో మేము కొట్టేస్తే మీకు కొన్ని ఇబ్బందులు రావచ్చని అందువలన మీ వరకు మీరు సర్దుకుని సహకరించినట్లయితే నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తామన్నారు. డ్రైనేజీ, ఫుట్ పాత్, రోడ్డు అంతా కలిపి 73 అడుగుల వరకు రావచ్చు అని అన్నారు. శుక్రవారం నుంచి నిర్మాణ పనులు తిరిగి ప్రారంభిస్తాం అన్నారు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి వున్న వాళ్లకు ఎటువంటి నష్ట పరిహారం రాదని తేల్చేశారు. మీకు ఇంకా ఏమైన సమస్యలు వుంటే అర్జీ పెట్టుకోవాలన్నారు.ఆర్ అండ్ బి సిబ్బంది మరలా రోడ్డుకు సంబంధించి కొలతలు తీసుకున్నారు. ఆర్ అండ్ బి వాళ్లు ఇష్టానుసారం కొలతలు తీస్తున్నారని, ఒకచోట తక్కువ, ఒకచోట ఎక్కువ కొడుతున్నారని ఆర్డీఓ కు ప్రజలు పిర్యాదు చేశారు. పెద్ద వాళ్ళ స్థలాల్లో తక్కువ కొడుతున్నారు, వాళ్లకు భయపడుతున్నారా... లేక వేరే ఏమయినా వుందా అంటూ ప్రజలు ఆర్డీఓ సమక్షంలోనే డిఈని నిలదీశారు. ఐఆర్బి లాడ్జి వద్ద ఐదు అడుగులు వుండాల్సిన డ్రైన్ మూడు అడుగులకే పరిమితమైందని దాన్ని పరిశీలించి సరిచేయాలని ఆర్డీఓ ను కోరారు. ఆర్డీఓ వెంట స్థానిక తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ సలీం, ఎలక్ట్రిసిటీ ఈఇ లక్ష్మిపతి, ఎలక్ట్రిసిటీ ఏఇ మహేష్, పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజనాల చిన్న ఓబులేసు, రంగసముద్రం పంచాయితీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన జీఎస్టీ తో అన్ని వర్గాలకు మేలు జరిగింది

- పేరూరు గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆవగాహన






**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 9:** ప్రభుత్వం తాజాగా తగ్గించిన జీఎస్టీ ధరల ప్రకారమే వస్తువులు కొనుగోలు చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం పేరూరు గ్రామంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న వ్యాపారులు, రైతులు, దుకాణాల వద్ద వెళ్లి జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు. జీఎస్టీ ఎంత మేర తగ్గించారు.. మీరు కొంటున్న వాటిపై ప్రస్తుతం ఎంత జీఎస్టీ వేశారన్నది ఆరా తీశారు. ఎవరైనా పాత జీఎస్టీల ప్రకారం వసూళ్లు చేస్తే చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కల్గి ఉండాలన్నారు. గతంలో నాలుగు స్లాబుల ప్రకారం జీఎస్టీ ఉండేదని.. కానీ ఇప్పుడు రెండు స్లాబులకు తగ్గించారన్నారు. దీని వలన రైతాంగానికి ఎక్కువగా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రైతులు వాడే పనిముట్ల దగ్గర నుంచి యంత్రాల వరకు అన్నింటి మీద జీఎస్టీ తగ్గించారన్నారు. మరోవైపు మందులపై జీఎస్టీ భారీగా తగ్గించారన్నారు. ప్రతి దుకాణంలో తగ్గిన జీఎస్టీ ధరలు ఉంటాయని.. వీటిని గమనించి కొనుగోళ్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం మునుపు రామగిరి మండలం మాదాపురం గ్రామానికి ఎమ్మెల్యే సునీత వెళ్లారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ అధికారి ముత్తులూరి నాగభూషణ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన బోయ బ్రహ్మయ్య గత నెలలో అనారోగ్యంతో మరణించగా.. వారి నివాసానికి కూడా వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడద్దని మీకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సునీత భరోసా ఇచ్చారు...

# ప్రజలకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- : వన్ నేషన్ - వన్ ట్యాక్స్ అమలు అనేది చారిత్రాత్మక నిర్ణయం..

- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్





**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 09 :** అన్ని వర్గాల ప్రజల మేలు చేయడమే సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదనిభారతదేశంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి ప్రజలకు మేలు కలిగించే పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, అందులో వన్ నేషన్ - వన్ ట్యాక్స్ అమలు అనేది చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్దనున్న మాసినేని గ్రాండ్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ లో భాగంగా అధికారులు, డీలర్లతో నిర్వహించిన అవగాహన సదస్సులో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ హేమ, చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శేషాంజనేయులు, సెక్రెటరీ రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ఏ వర్గానికి, ఏ సెక్టార్లో ఎక్కువ ఆదాయం వస్తుందో వాటి నుండి ప్రభుత్వం పన్నులు వసూలు చేయడం జరిగిందని, పురాణ కాలంలోని చాణక్యుడి కాలం నుండి ఇదే పద్ధతి ఉండేదన్నారు. ఎన్నికల సమయంలో మామూలుగా ఎన్నికల తాయిలాలు ఉంటాయని, కానీ ఎన్డీఏ ప్రభుత్వం, మన రాష్ట్ర ప్రభుత్వం సుమారు 8 నెలల నుండి, ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి ప్రజలకు మేలు కలిగించే పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రతినిధిగా జీఎస్టీ సంస్కరణల అమలుకు జరిగే సమావేశాల్లో తాను పాల్గొనడం ఎంతో సంతోష దాయకం అని పేర్కొన్నారు. వన్ నేషన్ - వన్ ట్యాక్స్ అమలు అనేది చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ప్రజలకు మేలు చేయాలని తపన ఉండే ఎన్డీఏ ప్రభుత్వం అందించిన ఫలాలకు ఒక గొప్ప ఉదాహరణ జీఎస్టీ 2.ఓ అమలు అని తెలిపారు. పేదలకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువుల పై జీఎస్టీ తగ్గించామని, జీఎస్టీ సంస్కరణల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 8 వేల కోట్ల రూపాయలు ఆదా అవుతోందని పేర్కొన్నారు.

- ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అమలు అనేది విప్లవాత్మక మార్పు అన్నార

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం గత 15 రోజుల నుండి జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి సెక్టార్ల డీలర్లు, అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ రేట్లను అమలు చేయాలని, తనిఖీలు కూడా ఉంటాయని తెలిపారు. వ్యాపారులకు జీఎస్టీ రిజిస్ట్రేషన్లు సరళీకృతం చేసి, వేగవంతమైన పరిష్కారానికి అవకాశం కల్పించి ఉన్నారనీ, అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ హేమ, డిప్యూటీ కమిషనర్ భాస్కర్ వల్లి, అసిస్టెంట్ కమిషనర్లు మౌనిక, రాకేష్, సుజిత, సురేందర్ రెడ్డి, సోనియా తార, చందు, కృష్ణవేణి, సంజీవరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ మెంబర్లు, ఇతర అధికారులు, ఎలక్ట్రానిక్స్, మెడిసిన్స్, ఆటోమొబైల్స్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ పై ఆరోగ్యశాఖ అవగాహన




**పోరుమామిళ్ల /బద్వేలు అక్టోబర్,09 (అంకుశం పత్రిక):** వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు గురువారం అన్ని విలేజి హెల్త్ క్లినిక్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేట్ హాస్పిటల్ నందు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంపై సమావేశాలు ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో ప్రైవేట్ ఆస్పత్రులు డాక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి, దివ్య తేజ, పద్మావతి, వెంకట సుమన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, పట్టణ ఆరోగ్య కేంద్రం, వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ సౌమ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి, హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ, ఆరోగ్య సిబ్బంది, విలేజి హెల్త్ క్లినిక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,హెల్త్ ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్ జనార్దన్రావు, శ్రీరాములయ్య, పాల్గొని కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అనే కార్యక్రమంలో ఆరోగ్య భద్రతపైనే గాక హెూమియో మందులు, ఆయుష్ మందులు, ఆరోగ్య ఇన్సూరెన్స్, జీవిత భీమాపైన ఆస్పత్రుల యొక్క ఆపరేషన్ పరికరాల పైన షుగరు, బిపి పరికరాల పైన, ఔషధలపైన జిఎస్టి 15% ఉన్నది 5% కు తగ్గించడమైనదని, అదేవిధంగా క్యాన్సర్కు సంబంధించిన మందులు పైన జీరో జిఎస్టి చేయడమైనదని ప్రజలు ఈ మంచి అవకాశం ఉపయోగించుకొని మందులపైన డబ్బులు సేవ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ధర్మవరం లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దె చోడ్



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 9:** కాంగ్రెస్ పార్టీనాయకులు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో ధర్మవరం లో ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమంలో సంతకాల సేకరణ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశావ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం లక్షలదీగా అక్రమ ఓట్ల చేర్పు ప్రక్రియ దిగ్విజయంగా నడిపిస్తోందని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగయెతరా శక్తిగా అవతరిస్తోందని ప్రజలు హక్కులను కాలరాసేవిదంగా పరిపాలనసాగిస్తోందని ఇందుకు నిదర్శనమే ఈ ఓట్ చోర్ ప్రక్రియ.. ప్రజలకు అండగా రాహుల్ గాంధీ గారు నిలిచి రాజ్యాంగాన్ని కాపాడుతున్నారని 2029 లో రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి ని చేసే వరకు కష్టపడి పనిచేస్తామని తెలియజేస్తున్నాము అని తెలిపారు

## అనంతలో పాత పోలీస్ స్టేషన్ భవనాన్ని అభివృద్ధి చేయాలి

- అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 9 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని పాత పోలీస్ స్టేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు ఉపయోగపడే విధంగా ఉండాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. అనంతపురం నగరంలోని టూటౌన్ పోలీసు స్టేషన్ కు సమీపంలో ఉన్న పాత మహిళా పోలీసు స్టేషన్ భవనాన్ని గురువారం పరిశీలించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. శిథిలావస్థకు చేరుకోవడంతో సదరు భవనంలో ఎలాంటి కార్యకలాపాలు జరుగకుండా గత కొన్నేళ్ల నుండీ నిలిపివేశారు. విలువైన ఆ ప్రాంతంలో సదరు పాత భవనాలను తొలగించి ఆ స్థలంలో నూతన భవనాలను నిర్మిస్తే జిల్లా పోలీసుశాఖకు ఉపయోగంగా ఉంటుందని భావించిన జిల్లా ఎస్పీ జగదీష్ అనంతరం టూటౌన్ పోలీసుస్టేషన్ వెనుక ఉన్న సిబ్బంది క్వార్టర్స్ మరియు ఖాళీ ప్రదేశాన్ని పరిశీలించారు. జిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు శ్రీకాంత్ , వెంకటేష్ నాయక్ , ఆర్ ఐ మధు, ఎస్సై రాంబాబు, తదితరులు ఉన్నారు

## తిరుపతి ఎస్పీని కలిసిన అరవ జయపాల్

17 న జరిగే జర్నలిస్టుల సత్కారసభకు రండి



**అంకుశం న్యూస్ తిరుపతితిరుపతి, అక్టోబర్ 9 :** ప్రజా కళావేదిక చైర్మన్, కవి, జర్నలిస్ట్ అరవ జయపాల్ గురువారం తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 17వ తేదీ తిరుపతి ప్రెస్ క్లబ్ లో ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో జరగనున్న సభకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఈ సందర్భంగా జయపాల్ కోరారు. జర్నలిజం వృత్తిలో పాతికేళ్లు పూర్తి చేసుకున్న పలువురు సీనియర్ జర్నలిస్టులను అదే సభలో సత్కరించనున్నట్లు తెలిపారు. సమాజ అభివృద్ధి కోసం సుదీర్ఘ సేవలు అందించిన పాత్రికేయులను స్వయంగా సత్కరించాలని ఎస్పీని కోరారు. జయపాల్ ఆహ్వానం పట్ల ఎస్పీ సుబ్బరాయుడు సానుకూలంగా స్పందించారు. ఎస్పీ స్పందన పట్ల జయపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వివిధ పత్రికలు, ఛానళ్ల ప్రతినిధులతో పాటు, ఎంపిక చేసిన పలువురు విశ్రాంత జర్నలిస్టులను కూడా ఆత్మీయంగా సత్కరించనున్నట్లు తెలిపారు.

## బాణాసంచా తయారీ కేంద్రాలపై విస్తృత తనిఖీలు చేపట్టిన మంత్రి వాసంశెట్టి సుభాష్

- రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో బాణాసంచా మృతదేహాల పరిశీలన

- మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 09:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం శ్రీ లక్ష్మి గణపతి బాణాసంచా కేంద్రంలో జరిగిన అగ్ని పమాదంలో మృతి చెందిన వారి పార్థివ దేహాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం రామచంద్రపురంలోని ఏరియా ఆసుపత్రిలో పరిశీలించారు. బాణా సంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరు పోవడం పట్ల మంత్రి సుభాష్ విచారం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ బాణాసంచా కేంద్రం వద్ద శాంపిల్స్ సేకరించి విజయవాడ ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలించామన్నారు. బాణాసంచా తయారీకి సంబందించిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికి ఈ ప్రమాదం జరగడం, ఈ ప్రమాదం లో యజమానితో సహా ఎనిమిది మంది మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. బాణాసంచా తయారీ కేంద్రం తమ శాఖ పరిధిలోనికి రాకపోనప్పటికి మృతుల కుటుంబాలకు ఎస్ డి ఆర్ ఎఫ్, ఇన్సూరెన్స్, చంద్రన్న భీమా తదితర పధకాలతో ప్రభుత్వపరంగా ఆదుకుంటా మన్నారు. దీపావళి సందర్బంగా బాణాసంచా తయారీ కేంద్రాల యజమానులు అన్ని జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు, విస్తృత తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. మంత్రి సుభాష్ వెంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అక్టోబరు 20న శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో దీపావళి ఆస్థానం

- అక్టోబరు 17న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 9:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో అక్టోబరు 20న దీపావళి ఆస్థానం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. దీపావళి సందర్భంగా అక్టోబరు 20వ తేదీ రాత్రి 7 గంటలకు తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయం నుండి నూతన వస్త్రాలు, దోశపడి, దీపాలు తీసుకువచ్చి శ్రీకోదండరామస్వామివారికి సమర్పించనున్నారు. ఈ సందర్భంగా అమావాస్యనాడు ఆలయంలో నిర్వహించే సహస్ర కలశాభిషేకంసేవ, హనుమంత వాహనసేవను టిటిడి రద్దు చేసింది. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం అక్టోబర్ 17వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో అక్టోబర్ 20వ తేదీ దీపావళి ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా అక్టోబర్ 17న తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 7 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 10.30 గంటల నుండి దర్శనానికి అనుమతిస్తారు.